బుధవారం 24-4-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 315, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయోచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com



## పత్రికల్లో క్షమాపణల యాడ్స్ సైజ్ ఎంత

- ప్రింట్ అయిన కాపీలను కోర్టుకు సమర్పించండి
- పతంజలి సంస్థకు సుప్రీంకోర్టు ఆదేశాలు

**ముందడుగు ఢిల్లీ:**

పతంజలి సంస్థ పత్రికల్లో ప్రకటించిన క్షమాపణల యాడ్స్ గురించి మంగళవారం సుప్రీంకోర్టు ప్రశ్నలు వేసింది. ఆ కేసులో మంగళవారం జస్టిస్ హిమా కోహ్లీ, అషానుద్దీన్ అమానుల్లాతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. క్షమాపణలు చెబుతూ 67 పత్రికల్లో ప్రకటనలు ఇచ్చినట్లు పతంజలి సంస్థ కోర్టుకు తెలిపింది. అయితే ఆ క్షమాపణల యాడ్స్ ఏ సైజులో ఉన్నాయని జస్టిస్ కోహ్లీ ప్రశ్నించారు. పతంజలి ఉత్పత్తుల కోసం ఇచ్చిన యాడ్స్ సైజులో.. క్షమాపణల యాడ్స్ ఉన్నాయా అని ఆమె అడిగారు. దానికి సీనియర్ అడ్వకేట్ బదులిస్తూ ఉత్పత్తులకు ఇచ్చిన యాడ్స్‌కు లక్షలు ఖర్చు అయ్యాయని తెలిపారు.

క్షమాపణ యాడ్స్ సైజ్‌ను కొలిచేందుకు.. ప్రింట్ అయిన కాపీలను కోర్టుకు సమర్పించాలని ధర్మాసనం ఆదేశించింది. యాడ్స్‌ను కట్ చేసి, వాటిని మాకివ్వాలని, వాటిని పెద్దగా చేసి చూపవద్దు అని, ఆ యాడ్స్‌కు చెందిన అసలు సైజ్‌ను చూడాలనుకుంటున్నామని, ఇది మా ఆదేశమని, క్షమాపణ యాడ్స్‌ను ప్రచురించినప్పుడు, వాటిని భూతద్దం పెట్టి చూడవద్దు అని, పత్రికల్లో యాడ్స్‌ను చదివే రీతిలో ఉండాలని జస్టిస్ కోహ్లీ తెలిపారు.

జోగులాంబ సాక్షిగా మాట ఇస్తున్నా..

# ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తా

- కేసీఆర్, హరీశ్‌రావు బిఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా?
- సవాల్ విసిరిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ముందడుగు నాగర్‌కర్నూల్:**

దేశానికే ఆదర్శవంతమైన నాయకులను ఇచ్చిన గడ్డ పాలమూరు అని, 70 ఏళ్ల తర్వాత ముఖ్యమంత్రి పదవి ఇక్కడి బిడ్డకు దక్కిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లిలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో రేవంత్ మాట్లాడారు. గతంలో కరీంనగర్‌లో ఓటమి భయంతోనే.. కేసీఆర్ పాలమూరు ఎంపీగా పోటీ చేశారని ఎద్దేవా చేశారు.

''పాలమూరు ప్రజలు కేసీఆర్‌ను పార్లమెంట్‌కు పంపిస్తే.. వారికి అన్యాయం చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా ఉంది. దొంగలకు సద్ది మూటలు మోసే నేతలు మన జిల్లాలో కొందరు ఉన్నారు. అలాంటి వారితో జాగ్రత్త. డి.కె.అరుణ, ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్‌తో నాకు వివాదం ఏమీ లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల బిజెపి అభ్యర్థికి డిపాజిట్ కూడా రాలేదు. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్‌కు రాజీనామా చేస్తే.. మేం అండగా నిలబడ్డాం. దొరల పెత్తనాన్ని సహించలేక రాజీనామా చేస్తున్నానని ఆయన అన్నారు. కేసీఆర్‌కు వ్యతిరేకంగా కొట్లాడాలంటే ప్రవీణ్ కాంగ్రెస్‌లోకి రావొచ్చు కదా. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా ఆర్.ఎస్ ప్రవీణ్‌ను నియమించాలనుకున్నాం. కానీ, ఆయన తిరస్కరించారు. ఆయన ఐపీఎస్‌గా ఉండి ఉంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం డీజీపీగా నియమించేది.




ఆగస్టు 15లోపు రుణమాఫీ చేయకపోతే రాజీనామా చేస్తారా? అని హరీశ్‌రావు అంటున్నారు. జోగులాంబ సాక్షిగా మాట ఇస్తున్నా.. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తా. నేను రుణమాఫీ పూర్తి చేస్తే... కేసీఆర్, హరీశ్‌రావు బిఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా?'' అని రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

## కేజ్రీవాల్, కవిత జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు

**రౌజ్ అవెన్యూ కోర్టు ఆదేశాలు జారీ**

**ముందడుగు ఢిల్లీ:**

ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు 14 రోజుల పాటు జ్యుడిషియల్ కస్టడీని పొడిగించారు. రౌజ్ అవెన్యూ కోర్టు కస్టడీని పొడిగిస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఎక్సైజ్ పాలసీతో లింకున్న ఈడీ కేసులో కేజ్రీవాల్‌తో పాటు బీఆర్ఎస్ నేత కవిత, చన్‌ప్రీత్ సింగ్‌కు కస్టడీని పొడిగించారు. తీహార్ జైలులో ఉన్న నిందితుల్ని ఇవాళ వర్చువల్‌గా కోర్టు ముందు హాజరుపరిచారు. మే 7వ తేదీ వరకు కవిత జ్యుడిషియల్ కస్టడీని పొడిగించారు. రిమాండ్ ముగియడంతో ఇవాళ సీబీఐ ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ముందు ఇద్దరు నిందితుల్ని వర్చువల్‌గా ప్రజెంట్ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిందితులు విచారణ ఎదుర్కొన్నారు.





## రంజిత్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డికి బుద్ధి చెప్పండి

- వాళ్లు ఇద్దరూ తల్లిపాలు తాగి రొమ్ముగుద్దారు
- కాసానిని గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉంది
- చేవెళ్ల లోక్‌సభ పరిధి రోడ్ షోలో కేటీఆర్

వివరాలు 2లో

ముందడుగు
బుధవారం
24-4-2024
హైదరాబాద్

# రంజిత్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డికి బుద్ధి చెప్పండి

**ముందడుగు చేవెళ్ల:**



తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి 8 నుంచి 10 సీట్లు ఇస్తే కేంద్రంలో ఉన్న ప్రభుత్వం మనం చెప్పినట్లే వింటుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని రాజేంద్రనగర్‌లో జరిగిన రోడ్ షోలో కేటీఆర్ ప్రసంగించారు. కేంద్రంలో అధికారంలో ఉండే ఎవరైనా మన వద్దకు రావాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఎక్కువ సీట్లు కావాలన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పారిపోయే పిరికిపందలకు తప్పకుండా బుద్ధి చెప్పాలని పార్టీ శ్రేణులను కోరారు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన రంజిత్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని అన్నారు.

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో మొదటిసారి బీసీ అభ్యర్థి బరిలో ఉన్నారు. కాసానిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. మోడీ, ఎన్డీయే కూటమికి 400 కాదు..200 సీట్లు కూడా వచ్చేలా లేవు. కాంగ్రెస్ పార్టీకి కూడా 100 నుంచి 150 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదు. అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నిలదీయాలి. రైతుల దగ్గరకు వెళ్లి రూ.2లక్షల రుణమాఫీ హామీ నెరవేరిందా అని అడగాలి. కేసీఆర్ అభివృద్ధి చేసిన పదేళ్ల పాలన ఒకవైపు.. కాంగ్రెస్ 100 రోజుల అబద్ధాల పాలన మరో వైపు. భాజపా పదేళ్లలో ఏం చేసిందో చెప్పి ఓటు అడగమంటే చెప్పేందుకు ఒక్కటీ లేదు'' అని కేటీఆర్ విమర్శించారు.

# ఐదేళ్లలో పవన్ కళ్యాణ్ సంపాదన రూ.114కోట్లు

## ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తులు, అప్పులు వెల్లడి

**ముందడుగు ఆంధ్రప్రదేశ్:**



పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో తన ఆదాయం, అప్పులు, చెల్లించిన పన్నుల వివరాలు వెల్లడించారు. ఐదేళ్లలో ఆయన సంపాదన రూ.114,76,78,300. ఇందుకు ఆదాయపన్నుగా రూ.47,07,32,875, జీఎస్టీ కింద రూ.26,84,70,000 చెల్లించినట్టు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. పవన్ అప్పులు రూ.64,26,84,453గా ప్రకటించారు. ఇందులో వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు రూ.17,56,84,453, వ్యక్తుల నుంచి తీసుకున్నవి రూ.46.70 కోట్లు అని వివరించారు.

### విరాళాలు సైతం వెల్లడి..

వివిధ సంస్థలు, జనసేన పార్టీ నిర్వహించిన సేవా కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల కోసం రూ.17,15,00,000 విరాళం అందించినట్టు తెలిపారు. పార్టీ చేపట్టిన కౌలు రైతు భరోసా, జనసేన క్రియాశీలక కార్యకర్తల ప్రమాద బీమా లాంటి కార్యక్రమాల కోసం వేర్వేరు సందర్భాల్లో విరాళాలు అందజేసినట్టు వివరించారు. వివిధ సంస్థలకు రూ.3,32,11,717ల విరాళాలు అందజేశారు. కేంద్రీయ సైనిక్ బోర్డుకు రూ.కోటి, పీఎం సిటిజన్ అసిస్టెన్స్ అండ్ రిలీఫ్ ఫండ్‌కు రూ.కోటి, ఏపీ సీఎం సహాయ నిధికి రూ.50లక్షలు, తెలంగాణ సీఎం సహాయ నిధికి రూ.50లక్షలు, శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్‌కు రూ.రూ.30,11,717, పవన్ కల్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్స్ లెన్స్‌కు రూ.2 లక్షలు విరాళం ఇచ్చినట్టు పేర్కొన్నారు.

# కర్ణాటకలో 223 తాలూకాల్లో కరువు తాండవిస్తోంది

## కేంద్రం సవతి తల్లిలా వ్యవహరిస్తోందని ఆరోపణ

## కేంద్రం వైఖరికి నిరసనగా కర్ణాటక సీఎం ధర్నా



**ముందడుగు కర్ణాటక:**

కర్ణాటక రాష్ట్రంపై కేంద్రం వైఖరిపై సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సహా పలువురు కాంగ్రెస్ నేతల బెంగళూరులో మంగళవారం నిరసన తెలిపారు. కేంద్రం సవతి తల్లిలా వ్యవహరిస్తోందని రాష్ట్ర ప్రభుత్వం ఆరోపించింది. సీఎం సిద్ధ రామయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ తరఫున కేంద్రానికి నిరసన తెలిపామన్నారు. నరేంద్ర మోడీ, అమిత్ షా, కర్ణాటక రైతులను ద్వేషిస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 22న కేంద్ర ప్రభుత్వానికి మెమోరాండం ఇచ్చామని.. ఆ తర్వాత కేంద్ర బృందం వచ్చి రాష్ట్రానికి వచ్చి పరిశీలించి వెళ్లిందన్నారు. రాష్ట్రంలో 223 తాలూకాల్లో కరువు తాండవిస్తోందన్నారు. అమిత్‌షా చెన్నపట్నం వచ్చి ప్రభుత్వం ఆలస్యంగా మెమోరాండం ఇచ్చిందని చెప్పారని మండిపడ్డారు. కరువుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. ఇప్పటి వరకు రైతులకు రూ.650 కోట్లు పంపిణీ చేశామన్నారు. నిర్మలా సీతారామన్, నరేంద్ర మోదీ కారణంగా కర్ణాటకకు ఊరట లభించలేదు. కర్ణాటకకు తీరని అన్యాయం జరుగుతోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా అన్నారు. మోదీ ప్రభుత్వం కర్ణాటక రైతులు, ప్రజల నుంచి ప్రతీకారం తీర్చుకోవాలని విమర్శించారు. ఇవాళ బీజేపీ ప్రతీకార రాజకీయాలు తెరపైకి వస్తున్నాయన్నారు. రూ.18,172 కోట్లు ఇవ్వకుండా కర్ణాటక గడ్డపై అడుగుపెట్టే హక్కు బీజేపీ నేతలకు లేదన్నారు.



# మంచి ప్రేమ కథతో మైక్రో ఫిల్మ్ వెన్నెల

**ముందడుగు హైదరాబాద్:**

మనం చేసే చిన్న చిన్న పొరపాట్లు కూడా ఒక్కోసారి సరిదిద్దుకోలేని తప్పుగా మిగిలిపోతాయి. కొన్నిసార్లు మనసులు దూరమవుతే ఇంకొన్ని సార్లు మనుషులే దూరమయ్యే పరిస్థితి వస్తుంది. సహజంగా జరిగే ఇలాంటి అరుదైన సంఘటనకు ఓ మంచి ప్రేమ కథ ఉంటే, అదీ యధార్థ సంఘటన అయితే ఇంకెంత విచారకరమైనదో. అలాంటి సంఘటన తన జీవితంలో చూసిన శివనాగరాజ్ ఆ కథను ఓ మైక్రో ఫిల్మ్ గా తీసి మన ముందుకు రాబోతున్నారు.. శ్రీనాగ్ క్రియేషన్ లో శివ నాగరాజ్ డైరెక్టర్ గా ఒక ప్రయోగత్మకంగా తెరకెక్కిన ఈ మిని మాక్రో ఫిల్మ్ పేరు "వెన్నెల".. ఇందులో హీరోగా యూట్యూబ్ యాక్టర్ ప్రసాద్ టోనీ, హీరోయిన్ గా అనూష శ్రీ నటించారు. ఈ మాక్రో ఫిల్మ్ తొందర్లో యూట్యూబ్ లో రాబోతుంది. ఈ సినిమాకి సినిమాటోగ్రఫీ శివ నాగరాజ్, ఎడిటర్ కేతన్ కంచర్ల, లిరిక్స్ శ్రీనాథ్ మహేంద్ర, సింగర్ నాగ ప్రత్యూష, మ్యూజిక్ జాన్ పొట్ల, అసిస్టెంట్స్ జాఫర్ వలి, కేశవ, సోషల్ మీడియా ప్రమోటర్ త్రినాథ్ రెడ్డి కథ మాటలు దర్శకత్వం శివ నాగరాజ్ అందించారు.

# ఏపీలో ఇద్దరు సీనియర్ ఐపీఎస్‌లపై వేటు

## ఎన్నికలతో సంబంధంలేని విధులు ఇవ్వాలని ఆదేశాలు

**ముందడుగు విజయవాడ:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో ఇద్దరు సీనియర్ ఐపీఎస్‌లపై ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. ఇంటెలిజెన్స్ డీజీ పీఎస్ఆర్ ఆంజనేయులు, విజయవాడ సీపీ కాంతిరాణాను బదిలీ చేస్తూ ఎన్నికల సంఘం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఇద్దరు అధికారులకు ఎన్నికలతో సంబంధంలేని విధులు అప్పగించాలని ఈసీ ఉత్తర్వుల్లో పేర్కొంది. వీరి స్థానంలో కొత్త వారిని నియమించాలని సూచించింది. ఏపీలో పలువురు ఐపీఎస్ అధికారుల వ్యవహారశైలిపై ఇటీవల భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరితో పాటు మరి కొందరు విపక్ష నేతలు కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు.'' ప్రధాని మోడీ పాల్గొన్న చిలకలూరిపేట సభలో భద్రతా వైఫల్యాలతో పాటు, ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టి కార్యకర్తలు సభా ప్రాంగణానికి చేరుకోకుండా ప్రయత్నించారు. ఎన్నికలను మేనేజ్ చేసేందుకు, తప్పుడు సర్వేలు చేయించేందుకు భారీగా నగదు తీసుకున్నారు. చాలా మంది విపక్ష నేతల అక్రమ అరెస్టులకు కూడా సీతారామాంజనేయులు బాధ్యులుగా ఉన్నారు. మూడేళ్లుగా ఇంటెలిజెన్స్ డీజీగా కొనసాగుతున్న ఆయన అపరిమిత అధికారాలు ఉపయోగించుకుని విపక్ష నేతలను వేధిస్తున్నారు. ఇటీవల సీఎంపై జరిగిన రాయిదాడి ఘటనకు సంబంధించి కూడా కాంతిరాణాను సీపీ బాధ్యతల నుంచి తప్పించాలని విపక్ష నేతలు ఈసీకి ఫిర్యాదు చేశారు.

ముందడుగు
బుధవారం
24-4-2024
హైదరాబాద్

# అక్రమంగా బ్రిటన్‌కు వస్తే రువాండాకే పంపిస్తా

## వివాదాస్పద 'రువాండా బిల్లు'కు ఆమోదం
## సమర్థించుకున్న ప్రధానమంత్రి రిషి సునాక్

**ముందడుగు బ్రిటన్:**




బ్రిటన్‌లో పెద్దఎత్తున అక్రమ వలసలతో సాగుతున్నాయి. అక్రమవలసలకు అడ్డుకట్ట వేసేందుకు బ్రిటన్ సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన వివాదాస్పద 'రువాండా బిల్లు'కు పార్లమెంటు ఆమోదం తెలిపింది. దీనిని సమర్థించుకున్న ప్రధానమంత్రి రిషి సునాక్.. అక్రమ వలసదారులను ఆఫ్రికా దేశానికి తరలించేందుకు ఏదీ అడ్డు కాదన్నారు. అంతర్జాతీయ వలసల నిర్వహణలో ఇదో మైలురాయని తెలిపారు. బ్రిటన్ రాజు చార్లెస్ III ఆమోదం తర్వాత ఇది చట్టరూపం దాల్చనుంది. బ్రిటన్‌కు వచ్చే అక్రమ వలసదారులను నిరోధించేందుకు ఈ బిల్లును ప్రవేశపెట్టాం. దీంతో వలసదారులను దోపిడీకి గురిచేసే క్రిమినల్ గ్యాంగ్‌ల కార్యకలాపాలకు అడ్డుకట్ట పడుతుంది. ఇకనుంచి దేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించినవారు ఇక్కడ ఉండేందుకు తాజా చట్టం అంగీకరించదు. ఇక మా దృష్టి వారిని విమానాల్లో తరలించడం పైనే. దీనికి ఇప్పుడు ఏదీ అడ్డుకాదు'' అని సునాక్ పేర్కొన్నారు.

# దేశంలో ఎక్కువ అప్పులు ఉండే రాష్ట్రం ఏపీనే

**రూ.10 ఇచ్చి వంద దోచుకునే వ్యక్తి జగన్ ▪ శ్రీకాకుళం ఆమదాలవలసలో సభలో చంద్రబాబు**

**ముందడుగు శ్రీకాకుళం**



సీఎం జగన్ ఉత్తరాంధ్రకు ఏం చేశాడో చెప్పాలని టిడిపి అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. స్థానిక ఎమ్మెల్యే అవినీతిపరుడు.. ఆమదాలవలసను పూర్తిగా ఊడ్చేశాడు. నియోజకవర్గంలో ఏ పని జరగాలన్నా ఆ ఇంట్లో వారికి కానుకలు సమర్పించాలి. నాగావళి, వంశధార ఇసుక విశాఖపట్నం వెళ్తోంది. ఇలాంటి వ్యక్తిని ఎప్పుడూ చూడలేదు. నా దృష్టిలో పద్దవారిని నేనంత ఈజీగా వదిలిపెట్టను. రూ.10 ఇచ్చి వంద రూపాయలు దోచుకునే వ్యక్తి జగన్.

గుంటూరుకు చెందిన లక్ష్మి అనే మహిళ వైకాపా అరాచకాలను దేశం దృష్టికి తీసుకురావాలని ఢిల్లీ వెళ్లి బొటనవేలు కట్ చేసుకునే పరిస్థితి వచ్చింది. జగన్ లాంటి వ్యక్తి సీఎంగా ఉంటే మహిళలకు రక్షణ ఉంటుందా? చిరంజీవి, రాజమౌళి లాంటి వారిని కూడా జగన్ అవమానించారు. జగన్ ఒక విధ్వంసకారి. రూ.13లక్షల కోట్లు అప్పు చేశారు. దేశంలో ఎక్కువ అప్పులు ఉండే రాష్ట్రం ఏపీనే. అప్పులు ఎక్కువ ఉన్న రైతులు కూడా మన రాష్ట్రంలోనే ఉన్నారు. మేం అధికారంలోకి రాగానే పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తాం, పంటల బీమా అమలు చేస్తాం. ప్రతి ఎకరాకు నీరిస్తాం. వ్యవసాయ రంగంలో సాంకేతికతను తీసుకువస్తాం. అధికారంలోకి వచ్చిన వెంటనే చెత్తపన్ను రద్దు చేస్తాం'' అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

# లిక్కర్ స్కాం అనేది అసలు స్కామే కాదు

- ఢిల్లీ ప్రభుత్వం చేసిన ఓ పాలసీ
- కవితను అక్రమంగా అరెస్ట్ చేశారు
- కడిగిన ముత్యంలా బయటకు వస్తుంది
- ప్రముఖ మీడియా సంస్థ డిబేట్‌లో కేసీఆర్

**ముందడుగు హైదరాబాద్:**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ కావడంపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరోసారి స్పందించారు. ఓ ప్రముఖ మీడియా సంస్థ నిర్వహించిన డిబేట్‌లో పాల్గొన్న కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాం అనేది బోగస్ అని.. అసలు అది స్కామే కాదని.. మోదీ చేసిన సృష్టి అంటూ కేసీఆర్ చెప్పుకొచ్చారు. అది ఢిల్లీ ప్రభుత్వం చేసిన ఓ పాలసీ అని.. అన్ని రాష్ట్రాలకు ఇలాంటి పాలసీలు ఉంటాయని.. అందులో స్కాం ఏముంటుందని చెప్పుకొచ్చారు. కవితను అక్రమంగా అరెస్ట్ చేశారని కేసీఆర్ అభిప్రాయపడ్డారు.



ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌తో ఓ పిటిషన్ వేపించి.. ఈ కేసును ఈడీ, సీబీఐకి అప్పగించిందంటూ కేసీఆర్ చెప్పుకొచ్చారు. ఇందులో ఢిల్లీ సీఎంను, డిప్యూటీ సీఎంను మోదీ ప్రభుత్వం అరెస్ట్ చేపించిందని.. ఓ ఆడపిల్ల అని కూడా చూడకుండా నిర్దోషి అయిన కవితను అన్యాయంగా అరెస్టు చేశారని కేసీఆర్ చెప్పుకొచ్చారు. మొదట సాక్షిగా కవితను విచారించి.. ఆ తర్వాత సోదాలు చేసి అరెస్ట్ చేశారన్నారు. రెండున్నరేళ్లుగా ఈ కేసు నడుస్తోందని.. అయినా ఇప్పటివరకు ఒక్క ఆధారం కూడా దొరకలేదని చెప్పుకొచ్చారు. తన కూతురు కడిగిన ముత్యంలా బయటకు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

దీనంతటికీ కారణం.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో భాగంగా బీజేపీ కీలక నేత బీఎల్ సంతోష్‌ను అరెస్ట్ చేసేందుకు తామ ప్రభుత్వంలో పోలీసులను పంపించామని.. అప్పటి నుంచి ప్రధాని నరేంద్ర మోదీ తనపై కక్ష పెంచుకున్నారని.. అందుకే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితను అరెస్ట్ చేసి జైలుకు పంపించారంటూ కేసీఆర్ కీలక ఆరోపణలు చేశారు.

### నాగర్ కర్నూల్ ఎంపి స్థానానికి

# బర్రెలక్క నామినేషన్




**ముందడుగు, స్టేట్ బ్యూరో:**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా సోషల్ మీడియా సెన్సేషన్ బర్రెలక్క నామినేషన్ వేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి రాష్ట్ర ప్రజలనే కాకుండా ఇరు తెలుగు రాష్ట్రాల వారి దృష్టిని ఆకర్షించిన బర్రెలక్క, తాజాగా నాగర్ కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి బరిలో దిగుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆమె ఒక సెట్టు నామినేషన్ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉదయ్ కుమార్కు అందజేశారు.

## గాల్లో ఢీకొన్న

# రెండు నేవీ హెలికాప్టర్లు



**ముందడుగు మలేషియా:**

మలేషియాలో నౌకాదళ వార్షిక పరేడ్ విషాదాంతంగా ముగిసింది. నౌకాదళానికి చెందిన హెలికాప్టర్లు ఒకేసారి గాల్లో ఎగురుతున్నాయి. అందులో రెండు హెలికాప్టర్లు దిశ మార్చుకుని పక్క పక్కనే వచ్చి ఒక్కసారిగా ఢీకొన్నాయి. దీంతో ఒకదాని రెక్కలు మరో దానికి తగిలి రెండూ వెంటనే కుప్పకూలిపోయాయి. ఈ ఘటనలో దాదాపు 10 మందికి పైగా నేవీ సిబ్బంది దుర్మరణం పాలయ్యారు. మలేషియాలోని లుముట్ నగరంలో రాయల్ నేవీ వార్షిక పరేడ్ జరుగుతోంది. ఇందులో భాగంగా హెలికాప్టర్లు కూడా విన్యాసాలు చేస్తున్నాయి. వీటిని అక్కడే ఉన్న అధికారులు, సిబ్బంది ఉత్కంఠగా తిలకిస్తున్నారు. అంతలో అందరూ చూస్తుండగానే రెండు హెలికాప్టర్లు పరస్పరం గుద్దుకున్నాయి. వెంటనే అదుపు తప్పి కిందకు కూలిపోయాయి. దీంతో వీటిలో ప్రయాణిస్తున్న 10 మంది సిబ్బంది మృత్యువాత పడ్డారు. మరికొందరు తీవ్రంగా గాయపడి చావుతో పోరాడుతున్నారు. హెలికాప్టర్లు ఢీకొన్న ఘటనా స్థలిలో మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. హెలికాప్టర్లు ముక్కలు ముక్కలై కాలిపోయాయి. మలేషియా అధికారులు ఈ ఘటనపై అత్యున్నత స్థాయి విచారణ చేపట్టారు.

# ఘనంగా హనుమాన్ విజయోత్సవ వేడుకలు

**ముందడుగు వెంకటాపూర్:**

హనుమాన్ విజయోత్సవ సందర్భంగా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలోగల శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వేద పండితుడు వంశీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులు, గ్రామస్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుముందు హనుమాన్ భక్తులు, గ్రామస్తులు ఆలయ పరిసరాలతో పాటు ఆలయాన్ని శుద్ధి చేశారు. హనుమాన్ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది ఈ కార్యక్రమంలో వేద పండితులతో పాటు హనుమాన్ భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



ముందడుగు
బుధవారం
24-4-2024
హైదరాబాద్



# ప్రపంచంలో అత్యంత క్రూరమైన జైలు


- ఖైదీల వృషణాలకు విద్యుత్ షాక్‌లు
- ఊహించలేని హింసకు గురవుతారు

**ముందడుగు ప్రత్యేకం:**

తప్పు చేసిన వారిని తీసుకొచ్చి జైల్లో వేస్తారు. వారిలో మంచి మార్పు కోసం ప్రయత్నం చేస్తారు. కాని కొన్ని జైళ్లు అత్యంత దారుణంగా ఉంటాయి. అలాంటి జైళ్లలో ఫెడరల్ పెనిటెన్షియరీ సర్వీస్ ఒకటిగా నిలుస్తోంది. అక్కడ ఖైదీలు అమానవీయ పరిస్థితులలో జీవిస్తారు, ఊహించలేని హింసకు గురవుతారు. ఇది రష్యాలోని ఒరెన్‌బర్గ్ ఒబ్లాస్ట్‌లోని ఉంది. సాధారణంగా దీనిని బ్లాక్ డాల్ఫిన్ ప్రిజన్ అని కూడా అంటారు. ఇక్కడ ఖైదీల వృషణాలకు విద్యుత్ షాక్‌లు ఇస్తారని చెబుతారు. సీరియల్ కిల్లర్లు, పిల్లలను లైంగికంగా వేధించేవారు, నరమాంస భక్షకులు వంటి ప్రపంచంలోనే అత్యంత దుర్మార్గులైన నేరస్థులు ఈ రష్యన్ జైలులో ఉంటారు. ప్రస్తుతం ఇందులో 700 క్రిమినల్స్ శిక్షను అనుభవిస్తున్నారని సమాచారం. ఈ ప్రదేశం నుంచి బయటపడే ఏకైక మార్గం మరణం మాత్రమేనట. అంటే దీనిలోకి వెళ్లిన ఖైదీ జీవితం అక్కడే అంతమవుతుంది. ఈ జైలు ముఖ ద్వారం ముందు ఓ ఖైదీ తయారు చేసిన ఒక బ్లాక్ డాల్ఫిన్ విగ్రహం ఉంటుంది. దాని కారణంగా ఈ జైలుకి "బ్లాక్ డాల్ఫిన్ ప్రిజన్" పేరు వచ్చింది.

### ఖైదీలకు విద్యుత్ షాక్ ఇస్తారు

ఈ అత్యంత భద్రతా స్థాయి కలిగిన జైలులో 24 గంటలూ ఖైదీలను గమనించేందుకు శిక్షణ పొందిన గార్డ్స్ ఉంటారు. ఖైదీలు క్రూరమైన హింసలను భరించాల్సి వస్తుంది. దీనివల్ల వారి నరాలు చిట్లిపోతాయి.



గార్డ్స్ ఖైదీల కాళ్లను దారుణంగా కొడతారు. హింసించేటప్పుడు లేదా విద్యుత్ షాక్స్ ఇచ్చేటప్పుడు నేరస్థులను బంధిస్తారు. బలవంతంగా "స్వాలో యోగా పొజిషన్"లో ఉండేలా చేస్తారు. ఈ పొజిషన్‌లో ఖైదీ తన కడుపుపై పడుకోవాల్సి ఉంటుంది. అలానే చేతులను వెనుకకు ఎత్తాలి, కాళ్లను పైకి లేపాలి.

బ్లాక్ డాల్ఫిన్ జైలులో 700 మంది ఖైదీలు ఉన్నారని, వీరు అందరూ కలిసి 3,500 మందిని చంపారని, అంటే ఒక్కొక్క ఖైదీ సగటున ఐదుగురిని హత్య చేశారని మీడియా వర్గాలు తెలిపాయి. వారు చనిపోయే వరకు గదులకే పరిమితమవుతారు. ఇప్పటివరకు ఒక్క ఖైదీ కూడా బ్లాక్ డాల్ఫిన్ జైలు నుంచి తప్పించుకోలేదంటే ఎంత టైట్ సెక్యూరిటీ ఉంటుందో ఊహించుకోవచ్చు.

### ఖైదీలకు నరకం చూపిస్తారు

ఈ జైలులో గార్డ్స్ ప్రతి 15 నిమిషాలకు ఒకసారి గస్తీ తిరుగుతారు. ఖైదీలు గదుల నుంచి బయటకు వచ్చినట్లు గమనిస్తే వారికి నరకం చూపిస్తారు. వారిని నడుము వంచమని, చేతులు వెనుకకు పెట్టుకోమని, తుంటిపైకి ఎత్తి నడవమని బలవంతం చేస్తారు. ఖైదీలు పారిపోకుండా ఉండేందుకు ఈ పద్ధతిని ఉపయోగిస్తారు. ఈ పద్ధతితో ఖైదీకి చుట్టుపక్కల ఏమీ కనిపించకుండా చేసి, పారిపోయేందుకు ప్రణాళికలు వేయకుండా అడ్డుకోవచ్చు.

బ్లాక్ డాల్ఫిన్ జైలులోకి ప్రవేశించిన వెంటనే ఖైదీలకు నియమాలు వివరిస్తారు. ఎవరైనా ఈ నియమాలను ఉల్లంఘిస్తే, వారి టెస్టికల్స్‌కు ఎలక్ట్రిక్ షాక్స్ ఇస్తారు, అరికాళ్లను చితకబాదుతారు. లేదా ప్రమాదకరమైన యోగా భంగిమలు చేయమని బలవంతం చేస్తారు. ఈ జైలులో ఉన్నవారు 1980లు, 1990ల నాటి నేర ముఠాలలో భాగమైన సీరియల్ కిల్లర్లు, ఉగ్రవాదులు అని సమాచారం.



#Thalaivar171 కూలీ

# టైటిల్ టీజర్ విడుదల

జైలర్ మ్యాసీవ్ సక్సెస్ తర్వాత సూపర్ స్టార్ రజనీకాంత్ తన 'LCU' తో వరుస బ్లాక్ బస్టర్లతో దూసుకుపోతున్న సంచలన దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో చేతులు కలిపారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న చిత్రం #Thalaivar171 పవర్ ప్యాక్డ్ టీజర్ ద్వారా టైటిల్ రివీల్ చేశారు ఈ చిత్రానికి 'కూలీ' అని పేరు పెట్టారు, టీజర్ సూపర్ స్టార్ రజనీకాంత్‌ను స్టైలిష్, యాక్షన్-ప్యాక్డ్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. అతను గోల్డ్ స్మగ్లర్ల డెన్ లోకి ప్రవేశిస్తాడు. బంగారు గడియారాలతో చేసిన గొలుసుతో వారిని తుక్కుగా కొడతాడు. ఆ తర్వాత స్మగ్లింగ్ ముఠా బాస్‌ని ఫోన్ లో వార్నింగ్ ఇస్తాడు. సూపర్‌స్టార్‌కి ఇది లోకేష్ కనగరాజ్ మార్క్ ఇంట్రడక్షన్. కూలీ పూర్తి యాక్షన్‌తో నిండిపోతుందని, రజనీకాంత్ తన వింటేజ్ అవతార్‌లో కనిపిస్తారని టీజర్ హామీ ఇచ్చింది. అనిరుధ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అద్భుతంగా వుంది. 2025లో సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# మోడీపై వచ్చిన ఫిర్యాదును పరిశీలిస్తున్నాం

- రాజస్థాన్ ర్యాలీలో మోడీ వివాదాస్పద వ్యాఖ్యలు
- ఈసీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

**ముందడుగు జాతీయం:**

ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీ చేసిన 'చొరబాటుదారు' వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు అందింది. దానిని తాము పరిశీలిస్తున్నామని ఈసీ వర్గాలు వెల్లడించినట్లు ఓ జాతీయ మీడియా కథనం పేర్కొంది. ఇటీవల రాజస్థాన్‌లోని బాంస్వాడాలో జరిగిన ర్యాలీలో మోడీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే.

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజల సంపద అంతా మైనార్టీలైన ముస్లింలకు పంచుతుందని తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. 'ప్రజల వద్ద ఉన్న బంగారంతో సహా సంపద మొత్తం సర్వే చేసి అందరికీ సమానంగా 'పునఃపంపిణీ' చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో చెప్పింది. ఆ మేరకు దేశ సంపదనంతా చొరబాటుదారులకు, ఎక్కువమంది పిల్లలు ఉన్నవారికి పంచుతారు. మీ ఆస్తులను జప్తు చేసే అధికారం ప్రభుత్వాలకు ఉందా? అర్బన్ నక్సలిజం మనస్తత్వం ఉన్న ఆ పార్టీ నాయకులు మహిళల మంగళ సూత్రాలను కూడా వదలరు. మీ కష్టార్జితం చొరబాటుదారుల పాలవడం మీకు సమ్మతమేనా?'' అని ప్రధాని ఓటర్లను ప్రశ్నించారు. తన వాదనకు మద్దతుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్




చేసిన వ్యాఖ్యలను ఉదహరించారు. దీనిపై కాంగ్రెస్ సహా ఇతర విపక్ష పార్టీలు మండిపడ్డాయి. కాంగ్రెస్ ప్రతినిధి బృందం సోమవారం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్‌తోపాటు కమిషనర్లు జ్ఞానేశ్ కుమార్, సుఖ్బీర్‌సింగ్ సంధులను కలిసి ప్రధానితోపాటు బిజెపిపై మొత్తం 16 ఫిర్యాదులు అందజేసింది. ఈ క్రమంలోనే ఈసీ వర్గాల నుంచి స్పందన వచ్చింది.